పశ్చిమకు రెండు విప్ పదవులు

బొలిశెట్టి శ్రీనివాస్

బొమ్మిడి నాయకర్

భీమవరం: జిల్లాకు రెండు విప్ పదవులు దక్కాయి. ఆ రెండూ జనసేన ఎంఎల్‌ఎలకు దక్కడం విశేషం. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రివర్గ ఏర్పాటులో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు ఒక్కో మంత్రి పదవి దక్కింది. తర్వాత నామినేటెడ్ పదవుల జాబితాలు రెండు దఫాలుగా ప్రకటించినా ముఖ్యులకు ఇంకా పదవులు దక్కలేదు. ఈ క్రమంలో జిల్లాకు రెండు విప్ పదవులు దక్కడం, ఆ రెండూ జనసేనకు కావడం చర్చనీయాంశమైంది. జనసేనకు చెందిన తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్, నరసాపురం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్‌కు విప్ పదవులు దక్కాయి. గత టిడిపి ప్రభుత్వ హయాంలో శాసనమండలిలో అంగర రామ్మోహన్‌కు, శాసనసభలో దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్‌కు విప్ పదవులు దక్కాయి. అయితే ఈసారి టిడిపి ఎంఎల్‌ఎలు ఎవరినీ ఆ పదవులు వరించలేదు.

అట్టహాసంగా గోపీమూర్తి నామినేషన్

ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల భారీ ర్యాలీ

అడుగడుగునా మద్దతుదారుల స్వాగతం

కాకినాడలో ఉద్యోగ, ఉపాధ్యాయుల ర్యాలీ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి స్థానానికి పిడిఎఫ్ అభ్యర్థిగా బొర్రా గోపీమూర్తి సోమవారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల ఆధ్వర్యాన భారీ ర్యాలీగా వచ్చిన ఆయన కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట పిడిఎఫ్ ఎంఎల్‌సిలు కెఎస్.లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి అభ్యర్థి గోపీమూర్తి

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో గోపీమూర్తి నామినేషన్‌కు తరలొచ్చారు. ఉదయం 7.30కు భీమవరం నుంచి ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం, మండపేట, రామచంద్రాపురం మీదుగా ఉదయం 11.30 గంటలకు ఆయన కాకినాడ చేరుకున్నారు. స్థానిక అన్నమ్మ ఘాటీ నుంచి ర్యాలీగా బాలాజీ చెరువు సెంటర్ మీదుగా మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. నామినేషన్ అనంతరం కలెక్టరేట్ సమీపంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ షేక్ సాబ్జీ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైందన్నారు. గోపీమూర్తిని గెలిపించుకోవడం ద్వారా సాబ్జీకి ఘనమైన నివాళులర్పించాలన్నారు. కాకినాడలో త్వరలో జరగనున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవాలకు ఈ గెలుపును కానుకగా ఇవ్వాలని కోరారు. శాసనమండలి పునరుద్ధరించాక 16 స్థానాలకు ఎనిమిది స్థానాల్లో యుటిఎఫ్ బలపరిచిన అభ్యర్థులను నిలిపిందన్నారు. నాడు గెలుస్తారో లేదో తెలియని సమయంలో కూడా ఏడు స్థానాల్లో విజయం సాధించామన్నారు. దీనికి కారణం యుటిఎఫ్ కార్యకర్తలు, అభిమానులు అన్నారు. 2007లో పిడిఎఫ్‌గా ఏర్పడ్డాక గత 17 ఏళ్లలో 13 మంది గెలుపొందిన చరిత్ర పిడిఎఫ్‌కే ఉందన్నారు. గోపీమూర్తిని కూడా గెలిపించుకుని బలాన్ని చాటాలన్నారు. 2006లో కాంట్రాక్టు ఉద్యోగుల అసోసియేషన్ ఏర్పడటానికి పిడిఎఫ్‌నే కారణమన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిల పోరాటం వల్లే కాంట్రాక్టు సిబ్బంది వేతనాలు పెరిగాయని గుర్తు చేశారు. ప్రస్తుతం వారి రెగ్యులర్ కోసం పోరాటం నిర్వహిస్తున్నామన్నారు. అప్రంటీస్ విధానం రద్దు కోసం నాడు జరిపిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఇలా అనేక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. మరో ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ గోపీమూర్తిని గెలిపించడం అంటే పిడిఎఫ్‌ను గెలిపించడమే అన్నారు. 2007 నుంచి 13 మంది ఎంఎల్‌సిలు 23 సార్లు గెలవడం ఈ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రజా ఉద్యమం చరిత్ర ఉన్న అభ్యర్థులే పోటీలో ఉంటున్నారన్నారు. బూర్జువా పార్టీలకు ప్రత్యామ్నాయంగా పిడిఎఫ్ పని చేస్తుందన్నారు.

టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థి బి.గోపీమూర్తి మాట్లాడుతూ సాబ్జీ మృతితో ఉప ఎన్నిక జరుగుతున్న తరుణంలో తనను గెలిపించి ఆయనకు ఘనమైన నివాళులు అర్పించాలన్నారు. కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న తనను అందరూ సంఘటితమై బలపర్చాలన్నారు. విద్యారంగం, ఉద్యోగ, ఉపాధ్యాయులు, ప్రజాసమస్యలపై గళమెత్తేది పిడిఎఫ్ ఎంఎల్‌సిలు మాత్రమే అని గుర్తు చేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్లు, గెస్ట్ లెక్చరర్ల పక్షాన పోరాడతామన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్న ప్రయివేటు టీచర్ల సమస్యలపైనా ఉద్యమిస్తామన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ మనకోసం, ప్రజల కోసం పని చేస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సిలను గెలిపించుకోవాలన్నారు. లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గాంధీ మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ప్రజల కోసం పనిచేసే వారిని చట్టసభలకు పంపించాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ మాట్లాడుతూ కుల, మత ప్రాంతీయ రాజకీయాలకు అతీతంగా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియుగా, రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం తరపున గోపీమూర్తికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామన్నారు. ఎపిటిఎఫ్ నాయకులు వెంకట్రావు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎంఎల్‌సిల గెలుపునకు ఎపిటిఎఫ్ కట్టుబడి ఉందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.మాల్యాద్రి మాట్లాడుతూ గోపీమూర్తి గెలుపు దాదాపుగా ఖాయమైందన్నారు. ప్రజల పక్షాన నిలిచి మాట్లాడగల శక్తి పిడిఎఫ్‌కే ఉందన్నారు. కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జి.మాణిక్యం మాట్లాడుతూ నీతి, నిజాయితీ నిబద్ధత గల వ్యక్తులు మాత్రమే పిడిఎఫ్ ఎంఎల్‌సిలుగా పని చేస్తున్నారన్నారు. ఈ సభలో యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నగేష్, చక్రవర్తి, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయకర్, షరీఫ్, కోనసీమ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెంకే వెంకటేశ్వరరావు, సుబ్బారావు, ఏలూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆలీ, రవికుమార్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయరామరాజు, ఎకెవి.రామభద్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విల్సన్, మహేష్, రాష్ట్ర కార్యదర్శులు ఎన్.అరుణకుమారి, జ్యోతిబసు, టి.అన్నారం, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ బ్రహ్మం, లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సురేష్, పాలిటెక్నిక్ కాలేజీల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాఘవేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబళిస్తున్న కేన్సర్..!

2023-24లో ఏలూరు జిల్లాలో 1681 కేసులు నమోదు

బాధితుల్లో మహిళలే ఎక్కువ

బ్రెస్ట్, సర్వైకల్ కేన్సర్ కేసులు అత్యధికం

'పశ్చిమ'లోనూ వేగంగా విస్తరిస్తున్న మహమ్మారి

కేన్సర్ నిర్ధారణ పరీక్షలకు వర్తించని ఆరోగ్యశ్రీ

జంక్‌ఫుడ్, ఆహారపు అలవాట్లే కారణమంటున్న వైద్యులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రెండు జిల్లాల్లోనూ కేన్సర్ మహమ్మారి విజృంభిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో కేన్సర్ రోగులు భారీగా పెరుగుతున్న పరిస్థితి ఉంది. కేన్సర్ బాధితుల్లో అత్యధికంగా మహిళలే ఉంటున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. కేన్సర్ నిర్ధారణకు చేసే పరీక్షలు ఆరోగ్యశ్రీలో వర్తింపజేయకపోవడంతో సామాన్య ప్రజానీకం ఆర్థికంగా నలిగిపోతున్నారు. 2023-24 కాలంలో ఏలూరు జిల్లాలో 1,681 కేన్సర్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ లెక్కలు చెబుతున్నాయి. నమోదైన కేసుల్లో మహిళలు 1,264 మంది, పురుషులు 417 మంది ఉన్నారు. బ్రెస్ట్ కేన్సర్ కేసులు 505 ఉండగా, సర్వైకల్ కేన్సర్ కేసులు 31 వరకూ ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలోనూ కేన్సర్ వేగంగా విస్తరిస్తోంది. అక్కడి వైద్యఆరోగ్యశాఖ అధికారులు మాత్రం కేన్సర్ కేసుల లెక్కలు చెప్పని పరిస్థితి ఉంది. నమోదవుతున్న కేన్సర్ కేసులను వివరించి, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు కేన్సర్ కేసుల గురించి సమాచారం చెప్పకుండా దాచడం ఏమిటో అర్థంకాని పరిస్థితి. కేన్సర్ బాధితుల్లో మహిళలు ఎక్కువగా ఉంటున్నారు. బ్రెస్ట్ కేన్సర్ ఎక్కువగా విస్తరిస్తున్న తీరు మహిళలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మారిన ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్ వంటివి కేన్సర్ పెరుగుదలకు ఒక కారణంగా వైద్యులు చెబుతున్నారు. వంశపారంపర్యంగా వచ్చే కేసులు కొన్ని ఉంటున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరులోని వంగాయగూడెంలో మాత్రమే ఒక కేన్సర్ ఆసుపత్రి ఉండేది. ఇప్పుడు భీమవరంలోనూ, ఏలూరు ఆశ్రం ఆసుపత్రిలోనూ కేన్సర్ ఆసుపత్రులు ఏర్పాటయ్యాయి. విజయవాడ, హైదరాబాద్, రాజమండ్రి వంటి ప్రాంతాలకు అనేక మంది రోగులు వెళ్లి వైద్యం చేయించుకుంటున్న పరిస్థితి ఉంది.

సామాన్యులు ఆర్థికంగా కుదేలు

కేన్సర్ కారణంగా సామాన్య కుటుంబాలు చితికిపోతున్నాయి. ఆర్థిక భారం తట్టుకోలేక నలిగిపోతున్నాయి. పూర్తిగా తగ్గుతుందో, లేదో కూడా చెప్పలేని పరిస్థితి. కొంతమందికి తగ్గినట్లే తగ్గి ఒకటి, రెండేళ్ల తర్వాత మళ్లీ తిరగబెడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. కేన్సర్ ట్రీట్‌మెంట్‌కు సంబంధించి కీమో, రేడియేషన్, సర్జరీ వంటి వాటికి ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కేన్సర్ నిర్ధారణ కోసం చేసే పరీక్షలకు మాత్రం ఆరోగ్యశ్రీ వర్తించడం లేదు. కేన్సర్ నిర్ధారణకు బయాప్సీ, మెమోగ్రఫీ, ఐహెచ్‌సి, పెట్‌స్కాన్ వంటి పరీక్షలు చేస్తున్నారు. ఈ పరీక్షలకు దాదాపు రూ.30 వేలు వరకూ అవుతోంది. ఈ పరీక్షలన్నీ పూర్తి చేసిన తర్వాతే వైద్యులు కేన్సర్‌కు చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీలో మాత్రం బయాప్సీ పరీక్షకు సంబంధించి రూ.రెండు వేలు మాత్రమే అందిస్తోంది. ఈ పరీక్షలు కాకుండా అయ్యే ఖర్చులు పెద్దఎత్తున ఉంటున్నాయి. దీంతో ఆర్థికంగా సామాన్య ప్రజానీకం నలిగిపోతున్నారు. కేన్సర్ నిర్ధారణ పరీక్షలన్నింటికీ ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తే రోగులకు ఊరట చేకూరుతుంది.

చిరుద్యోగులు, సామాన్యులు విలవిల

ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే చిరుద్యోగులు, సామాన్య కుటుంబాల్లో ఈ కేన్సర్ మహమ్మారి వస్తే ఆయా కుటుంబాలు పడుతున్న ఇబ్బందులు చెప్పచాలనివిగా ఉంటున్నాయి. కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వడం లేదు. దీంతో కేన్సర్ ట్రీట్‌మెంట్ తీసుకున్నాళ్లు నెలలు తరబడి వేతనం లేకుండాపోతుంది. మరోపక్క ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. సామాన్య ప్రజానీకం ఆర్థికంగా తట్టుకోలేక మిన్నకుండిపోతూ ప్రాణాలు విడుస్తున్న పరిస్థితి నెలకొంది. దీర్ఘకాలిక రోగులకు ప్రభుత్వం సామాజిక పింఛన్లను అందిస్తోంది. దీర్ఘకాలంగా వెంటాడే కేన్సర్ రోగులకు మాత్రం పింఛన్ ఇవ్వడం లేదు. కేన్సర్ రోగులకు సైతం పింఛన్ పథకం అమలు చేయాలని బాధితులు కోరుతున్న పరిస్థితి. కేన్సర్‌పై ప్రభుత్వం పెద్దఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఉచితంగా పరీక్షలు, చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

వర్షం.. ఆందోళనలో రైతాంగం

ప్రజాశక్తి - ముదినేపల్లి

అల్పపీడన ప్రభావంతో మంగళవారం ముదినేపల్లి మండలంలో వర్షం కురిసింది. ఉదయం, మధ్యాహ్నం రెండు దఫాలుగా వర్షం కురవడంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. చేతికొచ్చిన వరి పంట దక్కుతుందో, లేదోనని రైతులు ఆందోళనకు గురయ్యారు. ఇప్పటికే మండలంలోని గరువు ప్రాంతాల్లోని గ్రామాల్లో సార్వా వరికోతలు ప్రారంభమయ్యాయి. స్వర్ణ వరి వంగడం కోతకు రావడంతో పలు గ్రామాల్లో వరి కోతలను రైతులు యంత్రాలతో కోయిస్తుండగా, మరికొన్ని గ్రామాల్లో కూలీలు కోత కోస్తున్నారు. యంత్రాలతో కోసిన ధాన్యాన్ని రైతులు ట్రాక్టర్లతో బయటికి తీసుకువచ్చి గట్లపై ఆరబెట్టారు. కొన్ని గ్రామాల్లో చేలల్లోనే వరి పనలు ఉన్నాయి. ఈ తరుణంలో కురిసిన వర్షం రైతులను పరుగులు పెట్టించింది. పనలపై ఉన్న పంట నీటిలో నానితే రంగుమారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షానికి ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పరదాలు కప్పి ధాన్యం తడవకుండా భద్రం చేస్తున్నారు. మరో రెండు రోజులు తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు కలవర పడుతున్నారు.

బరకాలతో కప్పిన ధాన్యం రాశి

దళిత, గిరిజన, పేద కుటుంబాలకు

రెండెకరాల చొప్పున భూమి పంచాలి

సిపిఎం మండల మహాసభలో జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం రూరల్

భూమి లేని దళితులు, గిరిజనులు, నిరుపేద కుటుంబాలకు రెండు ఎకరాల చొప్పున భూమి పంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. సిపిఎం జంగారెడ్డిగూడెం మండల మహాసభ మైసన్నగూడెంలో మంగళవారం జరిగింది. మహాసభకు బి.రాంబాబు, యాగంటి సీత, జోడే సూర్యచంద్రం అధ్యక్షవర్గంగా వ్యవహరించగా పార్టీ పతాకాన్ని కె.దుర్గారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు ఎ.రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడమే కాకుండా సనాతన ధర్మాన్ని, మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొస్తూ దేశాన్ని సంక్షోభంలోకి నెట్టుతోందని ఆందోళన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను మతం, కులం పేరిట చీల్చే వైఖరి అవలంభిస్తోందని, ఈ విధానం వీడని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. యాంత్రీకరణ పెరగడంతో ఉపాధి కోల్పోతున్న కూలీలకు ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించి రూ.600 వేతనం ఇవ్వాలన్నారు. కార్మిక కోడ్‌లను రద్దు చేసి కార్మికుల పక్షాన ప్రభుత్వాలు పని చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేసి ఎరువులు, పురుగుమందులు, నాణ్యమైన విత్తనాలు అందించాలని కోరారు. ఈ మహాసభలో నేతలు పిఎస్.రావు, జోడి సూర్యచంద్రం, జి.సూర్యకిరణ్, అందుగుల ప్రభాకరరావు, పి.వీర్రాజు, పి.పోతురాజు, పి.వెంకటసుబ్బారావు, పి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అమరులకు నివాళులర్పిస్తున్న నేతలు

హార్టికల్చర్ హబ్‌గా ఏలూరు

మరింత విస్తీర్ణంలో ఉద్యాన పంటల పెంపకానికి చర్యలు

జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - పెదవేగి

ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచి ఏలూరు జిల్లాను 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దేలా రైతుల్లో అధికారులు చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. ఉద్యాన పంటల్లో వినూత్న పంటల పెంపకం, ఉత్పాదకత, అంతర పంటల సాగు తదితర అంశాలపై పరిశీలనకు మండలంలో దిబ్బగూడెం, గార్లమడుగు, లక్ష్మీపురం, పెదవేగి తదితర గ్రామాల్లో ఉద్యాన పంటల సాగును ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లక్షా 40 వేల హెక్టార్ల మేర ఉద్యాన పంటలు సాగవుతున్నాయన్నారు. జిల్లాలో ఆయిల్‌పామ్, కోకో, మామిడి వంటి పంటల సాగుకు ఎంతో అనుకూలమైన వాతావరణం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకుని ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు, విస్తరణ, ఉత్తమ యాజమాన్య పద్ధతులు, వాతావరణ అనుకూల పరిస్థితులు, ఉత్పాదకత, ప్రకృతి వ్యవసాయం, ఏ ప్రాంతాల్లో ఏ పంటలకు అనుకూలం అనే విషయాలపై రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉద్యాన పంటల సాగులో అంతర పంటల సాగు, మల్టీక్రాప్ విధానం, డ్రిప్ ఇరిగేషన్‌పై కూడా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు. దిబ్బగూడెంలో పులిపాటి చక్రపాణి సాగు క్షేత్రంలో ఆయిల్ పామ్, కొబ్బరి తోటలు, వాటిలో అంతర పంటలుగా ప్రకృతి వ్యవసాయంతో కోకో, పసుపు, మిరియాలు, అవకాడో తదితరాల సాగును ఆమె పరిశీలించారు. అనంతరం గార్లమడుగులో తాతిన నరసింహారావు అరటి తోటల్లో డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం పెదవేగిలోని ఆయిల్‌ఫెడ్ వారి ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఆలపాటి సత్యనారాయణ ఆయిల్ పామ్, కోకో అంతర సాగును పరిశీలించారు. అనంతరం లక్ష్మీపురంలో కూచిపూడి హరికృష్ణ కొబ్బరి తోటలో అంతర పంటలుగా దాల్చిన చెక్క, యాలకులు, వక్క, జాజికాయ తదితర పంటల సాగు గురించి ఆయా రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ రవి కుమార్, రైతులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్

పరిశోధనా ఫలితాలు రైతులకు చేరాలి

ఆయిల్‌పామ్ ఐకార్ సెంటర్‌లో కలెక్టర్

పరిశోధనాశాలల్లోని ఫలితాలు క్షేత్రస్థాయిలో రైతులకు చేరి వినియోగించినప్పుడే వాటికి సార్థకత చేకూరుతుందని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. పెదవేగిలోని ఆయిల్‌పామ్ ఐకార్ సెంటర్‌ను మంగళవారం కలెక్టర్ సందర్శించారు. ఆయిల్‌పామ్ ఐకార్ సెంటర్ డైరెక్టర్, శాస్త్రవేత్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగులో జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఆయిల్‌పామ్ ఐకార్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల సురేష్ మాట్లాడుతూ జిల్లాలో 80 వేల హెక్టార్ల వరకూ ఆయిల్‌పామ్ సాగవుతుందన్నారు. ఆయిల్‌పామ్ పంటలో వంట నూనె కాక అనంతరం వ్యర్థాల నుండి ఎన్నో ఉత్పత్తులు చేయవచ్చన్నారు. అనంతరం కలెక్టర్ ఆయిల్ పామ్ ఐకార్ సెంటర్‌లోని టిష్యు కల్చర్ ల్యాబ్, మ్యూజియంలు సందర్శించారు. కలెక్టర్ వెంట శాస్త్రవేత్తలు ఎంవి.ప్రసాద్, కె.మనోరమ, కె.రామచంద్రుడు, జి.రవిచంద్రన్, ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ రవికుమార్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసనలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం ఎంఇఒ కార్యాలయ సిబ్బందికి వినతి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని, రూ.10 వేల వేతనం ఇవ్వాలని, ప్రతినెలా 5వ తేదీలోపు బిల్లులు ఇవ్వాలని,గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా పెండింగులో ఉన్న బిల్లులు తక్షణమే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.కొండలరావు, మధ్యాహ్న భోజన కార్మికులు రాయిని అనసూయ, మురళీశ్రీ, మంగ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జీలుగుమిల్లిలో వినతి అందిస్తున్న కార్మికులు

వేలేరుపాడు రూరల్: పెరిగిన ధరలకు అనుగుణంగా తమ వేతనాన్ని పెంచాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం ఎంఇఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుందని, అయితే విద్యార్థులకు రుచికరంగా వండి వడ్డించే తమను మాత్రం పస్తులు పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ రేట్లను పెంచాకే కొత్త మెనూను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.దుర్గారావు, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నేతలు కె.నర్సమ్మ, రూప, దుర్గ, అమరవరపు నాగ వెంకటలక్ష్మి, చెలికాని నాగ వెంకట రాజ్యలక్ష్మి, జల్లి భద్రమ్మ, ఎస్‌కె.మున్నీషాబేగం పాల్గొన్నారు.

మాల్యాద్రి, అంద్రాజులకు కార్పొరేషన్ పదవులు

ప్రజాశక్తి - మండవల్లి

రాష్ట్రవ్యాప్తంగా పలు కార్పొరేషన్‌లో డైరెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. ఇందులో కైకలూరు నియోజకవర్గానికి చెందిన ఇరువురికి డైరెక్టర్ల పదవులు వరించాయి. టిడిపి, వైసిపి ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని టిడిపి మనుగడ కోసం కోసం కృషిచేసిన కైకలూరుకు చెందిన రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పైడిమర్రి జయశామల మాల్యాద్రిని ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించారు. ఇదే సందర్భంలో కలిదిండి మండలం మట్టగుంటకు చెందిన అంద్రాజు శ్రీనివాసరావును అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పిజెఎస్ మాల్యాద్రి, అంద్రాజు శ్రీనివాసరావుకు నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు, ఎన్‌డియే కూటమి నాయకులు అభినందనలు తెలియజేశారు. మాల్యాద్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమకు అప్పగించిన బృహత్తర బాధ్యతను నూరు శాతం నిర్వర్తిస్తూ కార్పొరేషన్ ద్వారా పేద వర్గాలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను, రాయితీ రుణాలను చేరువ చేస్తామని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మల్యాద్రి

అంద్రాజు శ్రీనివాసరావు

విద్యార్థులకు 'అభయ'పై అవగాహన

ఏలూరు స్పోర్ట్స్ : విద్యార్థులకు అభయ ఉంటే భయమే లేదని ఆపద సమయాలలో అభయ టీంకు ఫోన్ చేస్తే వారు ఆపదలో ఉన్న వారిని రక్షిస్తారని ఏలూరు రెండో పట్టణ ఎస్ఐ నాగ కళ్యాణి తెలిపారు. ఏలూరు నగరంలోని శర్వాణి పాఠశాలలో విద్యార్థులకు అభయ కార్యక్రమంపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగ కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు ఎవరైనా వెంటనే అభయ నెంబరు 95503 51100 నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా అతి తక్కువ సమయంలో అభయ టీం వారికి సహాయం అందిస్తారని తెలిపారు. శర్వాణి పాఠశాల విద్యార్థులు, రెండో పట్టణ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: మహిళల సమగ్ర రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం అభయ ప్రవేశ పెట్టిందని, అభయ కార్యక్రమంపై మహిళలందరూ అవగాహన పెంపొందించుకోవాలని నూజివీడు రూరల్ సిఐ కె.రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఈదర గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో అభయ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సర్పంచి దొండపాటి అనిత, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

రేపు ధర్నా కార్యక్రమాలు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని పల్లెర్ల మూడి గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని మంగళవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా సిపిఎం నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు, మండల కన్వీనర్ పి.బోసు, సిపిఎం నాయకులు కె.స్వామియేలు, సుబ్బారావు, ఎం.లక్ష్మయ్య, సునిల్, శ్రీమన్నారాయణ, అనిల్ పాల్గొన్నారు.

నిడమర్రు : ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

నిడమర్రు : ప్రజలకు తాగునీరు అందించాలని సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు డిమాండ్ చేశారు. సిపిఎం నిర్వహిస్తున్న ప్రజాపోరు యాత్రలో బాబాయపాలెం గ్రామం మహిళలు సిపిఎం బృందాన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో బాబాయి పాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గొర్ల శిరీష, ముత్యాలు దానేశ్వరి, బత్తిన వరలక్ష్మి, గొర్ల దుర్గ, సిపిఎం నాయకులు గవర సత్యనారాయణ, కోన శ్రీనివాసరావు, వెలగలేటి మోహన్ పాల్గొన్నారు.

కుక్కునూరు : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రజాపోరు కార్యక్రమాలు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల పెరుగుదలకు అంతు లేదన్నారు. నిరుద్యోగ సమస్య తీరడం లేదు, మౌలిక సేవల ప్రయివేటీకరణ జరుగుతూనే ఉందన్నారు. జీలుగుమిల్లిలో ఆయుధ పరిశ్రమ పెట్టి గిరిజనుల్ని తరిమేయాలని చూస్తోందని మండిపడ్డారు. సిపిఎం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యర్నం సాయికిరణ్, మహబూబ్ పాషా, పులదాసు రమేష్, భుయ్యాన శ్రీను, షేక్ వలిపాషా పాల్గొన్నారు.

ప్రజాపోరు కార్యక్రమంలో సిపిఎం నాయకులు

నూజివీడు టౌన్ : వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సిపిఎం మండల కార్యదర్శిగా తెల్లం రామకృష్ణ

బుట్టాయగూడెం : రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని, పెరుగుతున్న ధరల్ని నియంత్రించి ధరలు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం 8వ మండల మహాసభ గణపవరంలో నిర్వహించారు. ఈ మహాసభలో నూతన మండల కమిటీని 19 మందితో ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా తెల్లం రామకృష్ణ మరలా ఎన్నికయ్యారు. మండల కార్యదర్శి వర్గం ఐదుగురితో ఏర్పడింది. ఈ మహాసభలో గిరిజన సమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించారు. మండల నాయకులు పోలోజు నాగేశ్వరరావు, కారం జలపాలు, ఉడత వెంకటేశ్వరరావు, ఎం.నాగమణి, తామ ముత్యాలమ్మ, కారం భాస్కరరావు ఉన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

భీమడోలు : మండలంలోని భీమడోలు, పూళ్ళ శాఖా గ్రంథాలయాల్లో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్టు గ్రంథ పాలకులు కె.శ్రీనివాసరావు, డి.ఎన్‌వి.అమరనాథ్ తెలిపారు. ఈమేరకు భీమడోలు శాఖ గ్రంథాలయ వాల్‌పోస్టర్‌ను ఎంపిడిఒ సిహెచ్.పద్మావతి దేవి, పూళ్ళ శాఖ గ్రంథాలయ వాల్‌పోస్టర్‌ను జెడిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వర రావు ఆవిష్కరించారు.

మిషన్ శక్తిపై అవగాహన

ఏలూరు సిటీ : మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు జిల్లాలో మిషన్ శక్తి ద్వారా అమలవుతున్న పథకాలపై మంగళవారం తంగెళ్ళమూడి ప్రాంతంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేసినట్లు సిడిపిఒ ఎ.పద్మావతి తెలిపారు. వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు, బాలికలకు అందుతున్న సేవలు గురించి తెలిపామని అన్నారు. వన్‌స్టాప్ సెంటర్ వర్కర్ తిరుపతమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.మంగ, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో మెడికల్ క్యాంప్

ఏలూరు అర్బన్ : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మంగళవారం స్థానిక దొండపాడులోని పరివర్తన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో మెడికల్ క్యాంప్ నిర్వహించి, బాలబాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను సరఫరా చేశారు. హోమ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం

దెందులూరు : ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని జనసేన రాష్ట్ర కార్యదర్శి, దెందులూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఘంటసాల వెంకటలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఉమ్మడి పశ్చిమ జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి వెంకట లక్ష్మికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప.గో.జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి క్రెమ్ కుమార్ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : కలెక్టర్

ఏలూరు : జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేనని, పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి, పర్యవేక్షించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. పెదపాడు మండలం సత్యనారాయణపురంలో సీసీ రోడ్డు పనులను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్, రోడ్డు వెడల్పు, తదితర అంశాలను దగ్గరుండి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఎస్ఇ రమణమూర్తి, డిఇ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఉల్లాస్' సేవలు వినియోగించుకోవాలి

భీమడోలు: మహిళలకు చదవటం, రాయడంతో పాటు సంఖ్యా నైపుణ్యాలు పెంచేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమ సేవలను వినియోగించుకోవాలని ఎంపిడిఒ సిహెచ్.పద్మావతి దేవి కోరారు. మహిళల్లో అక్షరాస్యతా శాతం పెంచేందుకు వయోజన విద్య, వెలుగు కార్యాలయాల సంయుక్త ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఉల్లాస్ కార్యక్రమం అమలుకు ఎంపికైన బోధన వాలంటీర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అహ్మద్ పాల్గొన్నారు.

దెందులూరు: దేశంలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది, వారికి డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లిటరసీ, ఫంక్షనల్ లిటరసీ అందించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తుందని దెందులూరు అభివృద్ధి అధికారి కె.శ్రీదేవి చెప్పారు. లిటరసీ, లీగల్ అడ్వైజరీలతో కూడిన విజ్ఞానవంతులు ఉమ్మడి ప్రభుత్వం, సెర్ప్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అన్ని కేంద్రాలలో వయోజన విద్య ద్వారా దీనిని అమలు చేస్తున్నారని తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పనులు ప్రారంభిస్తున్న సర్పంచి

ముదినేపల్లి : మండలంలోని శ్రీహరిపురం గ్రామపంచాయతీ పరిధిలోని బనియపూడిలో పల్లె పండుగలో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచి పరసా విశ్వేశ్వరావు భూమి పూజ చేసి ప్రారంభించారు. గ్రామంలోని కొరిసి సోమేశ్వరరావు ఇంటి వద్ద నుంచి పెద్దింటి సతీష్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు బొర్రా లక్ష్మీ కుమారి, పంచాయతీ కార్యదర్శి వై.శ్యామసుందర్, జనసేన మండల కన్వీనర్ వీరంకి వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

కారాగారం తనిఖీ

ఏలూరు స్పోర్ట్స్ : కారాగారాలు శిక్షాలయాలు కాదని, శిక్షణాలయాలు అని జిల్లా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. ఏలూరు నగరంలోని జిల్లా జైలులో ఆయన మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా జైల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, ఖైదీల వివరాలను తెలుసుకున్నారు. జిల్లా జైలు అధికారులతో ఆయన రివ్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేరాలు - ఘోరాలు

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఏలూరు స్పోర్ట్స్ : గుర్తుతెలియని యువకుడు రైలు ఢీకొని మృతి చెందిన ఘటన ఏలూరు నగరంలోని వట్లూరు రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ సైమన్ తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలోని వట్లూరు సమీపంలో మంగళవారం గరీబ్ రథ్ రైలు ఢీకొని 20 నుంచి 25 మధ్య వయసు కలిగిన యువకుడు మృతి చెందాడు. అతను రైలు నుంచి జారి పడి మృతి చెందాడ, రైలు ఢీకొని మృతి చెందాడ అన్న అంశంపై రైల్వే పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే ఎస్ఐ సైమన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి రైల్వే ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

నూజివీడు టౌన్ : మండలంలోని పలు గ్రామాల్లో దాడులు నిర్వహించి 24 మద్యం సీసాలను స్వాధీన పరుచుకొని, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ.మస్తానయ్య తెలిపారు. నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్, ఏలూరు నాగ ప్రభు కుమార్ ఆదేశాల మేరకు జరిపిన దాడులలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న నూజివీడు మర్రిబంధం గ్రామానికి చెందిన పెద్దిబోయిన రాధాకృష్ణ వద్ద 16 మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నారు. అనంతరం మండలంలోని బత్తుల వారి గూడెం గ్రామానికి చెందిన మాలవతు రంజిత్ కుమార్ వద్ద 08 మద్యం సీసాలను స్వాధీన పరచుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ.మస్తానయ్య తెలిపారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్‌మెంట్ అఫ్ ప్రొహిబిషన్, సబ్-ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపూడి : బెల్ట్ షాపు నడుపుతున్న వ్యక్తిని పట్టుకున్నట్లు చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ పి.అశోక్ తెలిపారు. చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మండలంలోని ప్రగఢవరం పంచాయతీ ఫాతిమాపురం అడ్డ రోడ్డులో బెల్ట్ షాపు నిర్వాహకురాలు బొర్రా నాగమణి వద్ద నుంచి 5 మద్యం బాటిళ్లను, 3 బీరు బాటిళ్లను(మొత్తం 8 బాటిల్స్) స్వాధీనం చేసుకొని ఆ మహిళపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి 129 బిఎన్ఎస్ఎస్ చట్టం ప్రకారం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహశీల్దార్ చింతలపూడి వారి ఎదుట హాజరు పరచి, బైండ్ ఓవర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్ఐలు ఆర్‌విఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

చేతి పంపు ఏర్పాటు

ముదినేపల్లి : ముదినేపల్లిలోని మసీదు బజార్ వీధిలో పోలరాజు కాలువ గట్టుపై మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు సొంత నిధులతో చేతి పంపును మంగళవారం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లాబక్షు మాట్లాడుతూ మసీదు ప్రాంతంలోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన సొంత ఖర్చులతో చేతి పంపు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మసీద్ ఆఫీసోద్, దండుబోయిన నాని, షేక్ బాషా, షేక్ ముజీబ్ పాల్గొన్నారు.

ఉపాధి కల్పన కేంద్రం ఏర్పాటుకు కృషి

ఏలూరు సిటీ : ఉభయగోదావరి జిల్లాల్లోని ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఒక్కొక్క నియోజకవర్గంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానని ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి జీవి సుందర్ హామీ ఇచ్చారు. ఏలూరులోని లేడీస్ లయన్స్ క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీవి సుందర్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సిగా తనను గెలిపిస్తే అన్ని విధాలుగా గ్రాడ్యుయేట్స్ అందరికీ ఉద్యోగాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు.

కృష్ణంరాజు సేవలకు గుర్తింపు : ఎస్పి

ఏలూరు స్పోర్ట్స్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో అడ్మిన్ విభాగంలో పనిచేస్తున్న కృష్ణంరాజు ఆయన పనిచేస్తున్న విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రశంసా పత్రాన్ని అందించి, ఆయనకు సముచిత గౌరవం అందించామని ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. ఏలూరు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో పి.కృష్ణంరాజు సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన అందించిన సేవలను గుర్తించిన ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ మంగళవారం ఆయనను తన ఛాంబర్‌లో ప్రశంసా పత్రాన్ని, మెమొంటోని అందించి గౌరవించారు.

సంపద తయారీ కేంద్రం నిర్వహణ ఆదర్శనీయం

జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ

సంపద తయారీ కేంద్రం పనితీరు పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి

భీమడోలు : గ్రామపంచాయతీ చొరవతో అదనపు ఆదాయ వనరుగా మారిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరు, నిర్వహణ ఇతర పంచాయతీలకు ఆదర్శప్రాయమని జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ అన్నారు. భీమడోలు గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి కెవిఎల్.తనూజ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న, కొనసాగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర అంశాలను జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తెచ్చారు. ఇప్పటికే భీమడోలు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం రాష్ట్రస్థాయి ట్రైనింగ్ సెంటర్, ఇతర జిల్లాలకు చెందిన పంచాయతీలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన వనరుల కేంద్రంగా మారిందని తెలిపారు. ఇదేక్రమంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సదస్సులో భీమడోలు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని, ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సుకు భీమడోలు గ్రామపంచాయతీ సర్పంచి సునీత మాన్ సింగ్‌తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అధికారులు, ప్రతినిధులుగా హాజరయ్యారని జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తెచ్చారు. అన్ని సౌకర్యాలతో కూడిన భీమడోలు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం అన్ని వనరులను వినియోగించుకుంటూ వివిధ అంశాలను సమర్ధవంతంగా వినియోగించుకుంటున్న ఉత్తమ గ్రామపంచాయతీలో ఒకటిగా ప్రత్యేకత సాధించిందని జిల్లా పంచాయతీ అధికారికి తెలిపారు. ఇదేక్రమంలో ప్లాస్టిక్ వ్యర్థాలతో రోడ్ల నిర్మాణాలకు అవసరమైన ముడిసరుకు తయారీకి ప్రత్యేక కేంద్రంగా ఏర్పడిందన్నారు. దీని వినియోగం విషయమై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పంచాయతీ ఆదాయం పెంచేందుకు సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారికి విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కల్తీ లేని వస్తువుల ఉత్పత్తి కోసం సేంద్రియ ఎరువులు దోహదపడతాయని అన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న సేంద్రీయ కూరగాయల తయారీ ప్రక్రియను చేపట్టాలని గ్రామపంచాయతీకి సలహా ఇచ్చారు. గ్రామ సచివాలయ కార్యదర్శి హేమ సుందర్, స్వచ్ఛంద సంస్థ చైతన్య యువజన సంఘం అధ్యక్షులు డాక్టర్ పి.మాన్సింగ్, గ్రామపంచాయతీ విస్తరణాధికారి ఎ.సుందరి పాల్గొన్నారు.

ప్రతిరోజూ వ్యాయామం చేయాలి

ముసునూరు : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ప్రతిరోజు వ్యాయామం చేసినట్లయితే మానసిక ఆరోగ్యం కలిగి ఉంటారని ఫిజియోథెరపిస్టు జి.ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రమణక్కపేట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఐఇఆర్‌పి ఉపాధ్యాయులు డిఎంవి లక్ష్మీనారాయణ, జై.నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ

కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

సిపిఎం 26వ జిల్లా మహాసభలు డిసెంబర్ 13, 14, 15 తేదీలలో బుట్టాయగూడెం కేంద్రంలో జరుగుతున్నాయని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ అన్నారు. మంగళవార స్థానిక కార్యాలయంలో సిపిఎం జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సుదీర్ఘ కాలం జరిగిన భూ ఉద్యమ కేంద్రంలో మొదటిసారి బుట్టాయగూడెంలో జిల్లా మహాసభ జరగనున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో భూ ఉద్యమం జరిగి వేల ఎకరాలు గిరిజనులు సాగుచేస్తున్నారని, భూ ఉద్యమ చరిత్రను ప్రజలందరికీ తెలిసేలా ఈ మహాసభలు జరగనున్నాయన్నారు. ఈ మహాసభలు ఉమ్మడి జిల్లా పూర్వ కార్యదర్శి, నరసాపురం మాజీ ఎంఎల్ఎ రుద్రరాజు సత్యనారాయణ రాజు(ఆర్ఎస్) ప్రాంగణంలో జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా మహాసభల విజయవంతం కోసం అందరూ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. సిపిఎం మండల నాయకులు ఎం.నాగమణి, కారం భాస్కర్, కారం ముత్యాలరావు పాల్గొన్నారు.

రేపు ట్రిపుల్ ఐటీలో జాతీయ సదస్సు

నూజివీడు టౌన్ : లోహ పదార్థాలు, వాటి ప్రాసెసింగ్‌లపై పరిశోధన చేసి, దేశానికి వెన్నుదన్నుగా నిలిచే శాస్త్రవేత్తల సేవలను గుర్తిస్తూ నవంబర్ 14న జాతీయ మెటలర్జీ దినోత్సవం జరుపుకుంటారని ట్రిపుల్ ఐటీ నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.అమరేంద్ర కుమార్ అన్నారు. ఈనెల 14న ట్రిపుల్ ఐటీలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ పోస్టర్‌ను ట్రిపుల్ ఐటీ నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.అమరేంద్ర కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణరావు, డీన్ ఎన్.రత్నాకర్, మెటలర్జీ విభాగాధిపతి డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వీరశ్రీను, శివ, శివకుమార్, మధుసుధన్ ఆవిష్కరించారు. ట్రిపుల్ ఐటీ నూజివీడులో మెటలర్జీ, మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రతీ సంవత్సరం జాతీయ మెటలర్జీ దినోత్సవం నిర్వహిస్తారు. మెటలర్జీ విభాగంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీస్‌లో డైరెక్టర్ స్థాయి వ్యక్తులను ఆహ్వానిస్తూ 'నేషనల్ సింపోజియం ఆన్ మెటలర్జీ, మెటీరియల్స్, మ్యానుఫ్యాక్చరింగ్' పేరుతో జాతీయ స్థాయి సదస్సును నిర్వహిస్తున్నారు. మెటలర్జీ ఇంజనీరింగ్ విభాగంలోని ప్రఖ్యాత ఆవిష్కరణలు, అవగాహన కల్పించేందుకు ప్రొటోటైప్ నమూనాలు, సైంటిఫిక్ పోస్టర్‌లు లాంటివి విద్యార్థులు తయారుచేసి ప్రదర్శిస్తారని తెలియజేశారు.

సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక దిగుబడి

జీలుగుమిల్లి : రైతులు పండించే పంటలలో సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.గంగాధర్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని జీలుగుమిల్లి, తాటియాకులగూడెంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పలు రకాల పంటలను పరిశీలించారు. ఉద్యానవన శాఖ అధికారిణి నవీన, మణిమాల అగ్రికల్చర్ పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

చింతలపూడి : స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో డిసెంబర్ 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.మధుబాబు కోరారు. మంగళవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులతో లోక్ అదాలత్‌పై కార్యక్రమం నిర్వహించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ ఉపయోగించుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

చేతివృత్తిదారులకు నిధులు కేటాయించాలి

ఏలూరు అర్బన్: చేతివృత్తిదారులకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి ఆదుకోవాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో పెంచిన రూ.17 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్ఆర్ పేటలోని చేతివృత్తిదారుల జిల్లా కార్యాలయంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. 14వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన పోరాటాలలో జిల్లా ప్రజానీకం అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

రేపు మండలస్థాయి శిక్షణా తరగతులు

టి.నరసాపురం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఈనెల 14న అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో 2025-26 వార్షిక ప్రణాళికలను తయారు చేసే క్రమంలో శిక్షణా కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది హాజరు కావాలన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.1/2024(LR PETITION)
O.S.No.225/2016

1. వడ్లపట్ల నాగేశ్వరరావు(డైడ్)
2. వడ్లపట్ల లింగేశ్వరరావు వగైరా

...పిటిషనర్లు/వాదులు

మరియు

1. బూరుగుపల్లి సత్యనారాయణ(డైడ్)
2. బూరుగుపల్లి కృష్ణ లీల వగైరా

...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు.
3వ రెస్పాండెంట్ / ప్రతివాది
నల్లూరి @ బూరుగుపల్లి జ్యోతి, తండ్రి లేటు సత్యనారాయణ, వయస్సు 50, మహిళ, గృహిణి, డోర్ నెం.21-4-2, ప్లాట్ నెం.101, రాష్ట్రపతి రోడ్, మెయిన్ రోడ్ తణుకు.

పై నెంబరు పిటిషన్ లో **I.A.No.1/2024in O.S.No.225/2016** పిటిషన్ సంగతులు తెలియజేయు నిమిత్తం 3వ రెస్పాండెంట్ / ప్రతివాది కు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికి సదరు 3వ రెస్పాండెంట్ / ప్రతివాది బుద్ధి పూర్వకముగా avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా పిటిషన్ సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు పిటిషన్ లో మీకు ఏమైనా అభ్యంతరములు వున్న యెడల ది. **26-11-2024**వ తేదిన ఉదయం **10.30** ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : 26-11-2024

అత్కూరి సత్యనారాయణ
పిటిషనర్లు తరుపు అడ్వకేట్
కొవ్వూరు సెల్.9849847197
ది.04-11-2024 కొవ్వూరు.తూ॥గో॥జిల్లా

మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.497/2024 in O.S.No.201/2017

బిట్వీన్:
సోడదాసి జయలక్ష్మి ...వాది /పిటీషనరు
AND
విప్పర్తి నాగేశ్వరరావు (డైడ్) అండ్ అదర్స్ ...ప్రతివాది /రెస్పాండెంట్సు

టు: 4వ రెస్పాండెంటు:
శ్రీమతి మానుకొండ మాధవి, భర్త: మోహనరావు, తండ్రి: లేటు విప్పర్తి నాగేశ్వరరావు, డో.నెం.1-47, సాక వారి వీధి, మెడపాడు గ్రామం, నేరేడుమిల్లి పోస్టు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

పైన తెలిపిన దావా కోర్టులో పెండింగులో ఉండగా 1వ ప్రతివాది విప్పర్తి నాగేశ్వరరావు చనిపోయినందున మిమ్మల్ని వారసులుగా చేర్చమని పిటీషను పెట్టి చాలాసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా పై తెలిపిన దావా **ది.03-12-2024 తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున ది.03-12-2024 తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరయ్యి మీ వాదనను తెలియచేయవలెను.** లేని ఎడల గౌరవ కోర్టు వారు మీకు పరోక్షముగా ఆర్డరు జారీ చేయునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరుతో)

పాలకొల్లు, **శ్రీ బి.శ్రీనివాసరావు**
11-11-24. అడ్వకేట్, పాలకొల్లు.

In The Court Of The Senior Civil Judge (Senior Division) Bhimavaram
E.A.No.128/2023 ; E.P.No.37/2016
O.S.No.209/2015

D.H.R: Katta Padma
J.D.R's: BH. V.Srinivasa Raju (Died) & Others
3rd JDR: Bhupathiraju Bala, W/o. Late Venkata Srirama Raju.
4th JDR: Kalidindi Saritha, W/o. Sai Rama Krishnam Raju, D/o. Late Bhupathiraju Venkata Srirama Raju.
5th JDR: Mantena Vanitha, W/o. Madhu Rama Linga Raju, D/o. Late Bhupathiraju Venkata Srirama Raju.
JDR's 3 to 5 R/o. H.No.7-7-41, Bupathiraju Nagar, Near Agriccultural Market Yard, Kumuda Vari Road, Bhimavaram.

పై నెంబరు అమలు గ్రంధములో చనిపోయిన 1వ జె.డి.ఆర్. స్థాన మిమ్ములను ఎల్.ఆర్.ఎస్. చేయించి ఇ.ఎ.నెం.128/2023 పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో మీకు నోటీసులు అమలు నిమిత్తం అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా అందుకొని యుండుట లేరు కాబట్టి మీకు నోటీసులు అములు నిమిత్తం **ది.26-11-2024 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

RAMANI CASTRO (VARMA)
Bhimavaram, Advocate, Bhimavaram.
13-11-24. Cell: 9866124644

In the Honorable Court of the Additional Senior Civil Judge (Fast Track Court) At Anakapalle.
I.A.88 of 2022 in O.S.9 of 98.

Between:-
K.Atchayyanaidu (died) and others. **...Plaintiffs.**
And:-
K.Suryanarayana (died) and others. **...Defendants.**

Public Notice.

R 80. Kundrapu Anuradha
w/o Late Narasimhamurthy, Hindu, aged 45 years, Anganavadi teacher, BC colony, Pentapadu, Pentapadu Mandal, West Godavari District.
R 81. Kundrapu Vijay Rani
D/o Late Narasimhamurthy, Hindu, aged 25 years, BC colony, Pentapadu, Pentapadu Mandal, West Godavari District.
R 82. Kundrapu Revanth
s/o Late Narasimhamurthy, Hindu, aged 23 years, BC colony, Pentapadu, Pentapadu Mandal, West Godavari District.

The Petitioners have filed the above petition for passing of final decree in terms of the Preliminary decree and the above petition stands posted to **dt.25-11-2024** for your appearance. Hence you are here by directed to appear either personally or through your counsel on that day before the above court, and if you fail to appear on or before **10.30 A.M. on DT.25-11-2024** the matter will be proceeded in your absence.

P.A.NARASIMHAM,
Advocate, Anakapalle.
Cell: 94400 25466.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 219/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
మరియు
D-1) వెలగన సుభాషిణి అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు
D-1: వెలగన సుభాషిణి, W/o. నాగేశ్వరరావు, డోర్ నెం. 7-20, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల శ్రీనివాస్, S/o. భాస్కరరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 15-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 21/2024

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
మరియు
D-1) ఆరేపల్లి సుశీల అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు
D-1: ఆరేపల్లి సుశీల, W/o. రాజేశ్వరరావు, డోర్ నెం. 2-137, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల స్వాతి, D/o. రాజేశ్వరరావు, డోర్ నెం. 4-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 14-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 305/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
మరియు
D-1) తొంటా విజయదుర్గ అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు
D-1: తొంటా విజయదుర్గ, W/o. కాంతారావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాము, S/o. మోహనరావు, డోర్ నెం. 4-120, కొంతేరు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 18-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 347/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
మరియు
D-1) తొంటా వెంకటరాజు అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు
D-1: తొంటా వెంకటరాజు, S/o. సత్యవెంకటప్రసాద్, డోర్ నెం. 4-109, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 14-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 333/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
మరియు
D-1) పితాని వరలక్ష్మి అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు
D-1: పితాని వరలక్ష్మి, W/o. సత్యనారాయణ, డోర్ నెం. 25-11-11, కంభనిపేట, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 15-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 227/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
మరియు
D-1) తొంటా జ్యోతిలక్ష్మి అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు
D-1: తొంటా జ్యోతిలక్ష్మి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 5-114, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: తొంటా శ్రీనివాసరావు, S/o. రామారావు, డోర్ నెం. 5-114, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 14-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 137/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
మరియు
D-1) తొంటా చంద్రకళ అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు
D-1: తొంటా చంద్రకళ, W/o. సూర్యనారాయణ, డోర్ నెం. 3-115, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 14-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514